APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :71 | పేజీలు : 04 వెల రూ. 2/- | శుక్రవారం 08-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 71 | PAGES : 04 PRICE : 2 | FRIDAY, 08 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## ఘోర రోడ్డు ప్రమాదం.. 16 మంది సజీవ దహనం..

- ఇండోనేషియాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది.
- ఓ ప్యాసింజర్ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ట్రక్ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో 16 మంది సజీవదహనమయ్యారు.



ఇండోనేషియాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది. ఓ ప్యాసింజర్ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ట్రక్ ఢీకొన్నాయి. మిగతా 2లో

## "ఒప్పందానికి రండి.. లేదంటే బాంబుల వర్షమే"

- అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ముగియాలంటే ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.
- ఈ మేరకు ఆయన 'ట్రూత్ సోషల్' వేదికగా ఘాటు పోస్ట్ పెట్టారు.



అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ముగియాలంటే ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోవాలని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిగతా 2లో

## బ్రిటీష్ పాలకులను ఎదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు



- రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్ జగన్ నివాళి
- అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళి
- విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు వైఎస్ జగన్ నివాళులు అర్పించారు.
- మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు.
- "దేశ స్వాతంత్ర్య పోరాటంలో జన గణ మనతో జాతీయ స్ఫూర్తిని రగిలించిన విశ్వకవి, భారత దేశం నుంచి నోబెల్ బహుమతిని అందుకున్న తొలి వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్.

మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. "దేశ స్వాతంత్ర్య పోరాటంలో జన గణ మనతో జాతీయ స్ఫూర్తిని మిగతా 2లో

## బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ

# అభివృద్ధి చెందాలి

**పరిపాలనలో మరింత సమర్థతే లక్ష్యం..**

**ఏపీ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**

**ప్రజా ప్రతినిధులు-అధికారుల కలయికే ప్రభుత్వం.**

**ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత.**

- సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టే ప్రభుత్వ విధానమని ప్రకటించిన సీఎం
- రాష్ట్ర అభివృద్ధిలో దేశానికి బెంచ్‌మార్క్‌గా నిలవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం
- ఫైళ్లు కదలడం కాదు, ఫలితాలు కదలాలంటూ పాలనలో వేగంపై స్పష్టత
- గత ప్రభుత్వం నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయని వెల్లడి
- రూ.23 లక్షల కోట్ల ఒప్పందాలతో ఏపీకి గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి దిగ్గజ సంస్థలు
- గత పాలకుల నుంచి రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి.
- 94 కేంద్ర పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది.
- రూ.1.30 లక్షల కోట్ల చెల్లించాల్సిన బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు.
- గతంలో డెలివరీ లీకేజిలు ఎక్కువగా ఉండేవి... ఇప్పుడు డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయి.




రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు... ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ. మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామ స్థాయి అధికారి వరకు పని చేయడం వల్లే ఈ అవార్డు దక్కింది.ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నాం .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే కలెక్టర్ల సదస్సు మిగతా 2లో

## నిడదవోలుకు ఆధ్యాత్మిక శోభ..


# ఆలయాల అభివృద్ధికి భారీ ఊతం

నిడదవోలు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి కొత్త ఊపు వచ్చింది.
ఈ ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, దేవాలయాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.
ఈ క్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో పలు ఆలయాల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి.
దీంతో నియోజకవర్గంలోని భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయాల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.



నిడదవోలు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి కొత్త ఊపు వచ్చింది. ఈ ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, దేవాలయాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో పలు ఆలయాల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. దీంతో నియోజకవర్గంలోని భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం, మిగతా 2లో

## విజయ్‌ని సీఎం కాకుండా అడ్డుకోవడం అంటే ప్రజా తీర్పుని అగౌరవ పర్చడమే



- తమిళనాడులో అతిపెద్ద పార్టీగా నిలిచిన విజయ్ టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించని గవర్నర్
- గవర్నర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- ప్రజా తీర్పును గౌరవించకపోవడం రాష్ట్రానికి జరిగిన అవమానమని వ్యాఖ్య

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం నెలకొన్న రాజకీయ మిగతా 2లో

## కూటమి పాలనలో 'అన్నదాత' విలవిల.

**పుష్కర ఏర్పాట్లలో అడుగడుగునా నిర్లక్ష్యం**

- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అన్నదాతను నిలువునా ముంచేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన పెట్టుబడి సాయం హామీని తుంగలో తొక్కి ప్రతి రైతుకు రూ.52 వేల చొప్పున బాకీ పడిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు.
- చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అన్నదాతను నిలువునా ముంచేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన పెట్టుబడి సాయం హామీని తుంగలో తొక్కి ప్రతి రైతుకు రూ.52 వేల చొప్పున బాకీ పడిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు. రాజమండ్రి లోని పార్టీ కార్యాలయంలో జరిగిన మిగతా 2లో

## అధిష్ఠానం ఏ నిర్ణయం

# తీసుకున్నా కట్టుబడి ఉంటా

**పిఠాపురంలో కమిటీ వేయమని నేనే అడిగా**

- పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతల నుంచి మాజీ ఎమ్మెల్యే వర్మ తొలగింపు
- నియోజకవర్గ పార్టీ వ్యవహారాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు అధిష్ఠానం కసరత్తు
- మీడియా సమావేశంలో భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమైన వర్మ
- కూటమిలో ఇబ్బందులు రాకుండా తానే కమిటీని కోరానని వర్మ వెల్లడి



పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తన నియోజకవర్గ మిగతా 2లో

## భూ వివాదాల్లేని రాష్ట్రంగా

# ఏపీని తయారు చేస్తాం



- బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలియజేశారు.
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రసంగిస్తూ.. రాష్ట్రాన్ని గత పాలకులు విధ్వంసం చేసినా.. పునర్నిర్మించుకుంటున్నామని తెలిపారు.

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో మిగతా 2లో

- 'ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది
- తొమ్మిది ప్రముఖ ఏసీ తయారీ సంస్థలతో వచ్చే ఏడాదికి దేశంలోనే ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది.
- 2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుంది. ఇది వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం.
- మనందరం కలిస్తే ఇది వంద శాతానికి చేరుతుంది' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు.
- తిరుపతి జిల్లా శ్రీసిటీ పారిశ్రామికవాడలో అమెరికాకు చెందిన ఎయిర్ కండిషనర్ తయారీ దిగ్గజ సంస్థ 'క్యారియర్' ఏసీ తయారీ యూనిట్‌కు ఆ సంస్థ చైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.:-మంత్రి లోకేశ్

# ఆంధ్ర.. 'కూల్' క్యాపిటల్!

**శ్రీసిటీ ఉత్పాదక హబ్..**

**'ఏపీకి ఎవరొస్తున్నారో తెలుసా'?.. లోకేశ్ ఆసక్తికర పోస్ట్**



'ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించు కుంది. తొమ్మిది ప్రముఖ ఏసీ తయారీ సంస్థలతో వచ్చే ఏడాదికి దేశంలోనే ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది. 2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుంది. ఇది వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వంద శాతానికి చేరుతుంది' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. తిరుపతి జిల్లా శ్రీసిటీ పారిశ్రామికవాడలో అమెరికాకు చెందిన ఎయిర్ కండిషనర్ తయారీ మిగతా 2లో

## చంద్రబాబు చెప్పేవి సొల్లు కబుర్లు



- ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నా ఏపీ సర్కారు పట్టించుకోవడం లేదు.
- చంద్రబాబు వరుసబెట్టి కలెక్టర్‌లతో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారని, కాన్ఫరెన్సుల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చేతలు శూన్యమని విమర్శించారు.

ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నా మిగతా 2లో

# మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు




- - దేవనకొండ సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమం
- - మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న అధికారులు
- - బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరిక
- - శక్తి యాప్ వినియోగంపై మహిళలకు అవగాహన

**దేవనకొండ, మే 7 (స్ఫూర్తి పత్రిక):** మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, కుటుంబ వివాదాలు, మోసాలు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో దేవనకొండ పట్టణంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు దేవనకొండ సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో దేవనకొండ పోలీస్ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ ఉప పోలీసు అధికారి వెంకటరామయ్య, దేవనకొండ ఎంపీడీవో జ్యోతి హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి గోప్యత, భద్రతకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్‌ను ప్రతి మహిళ తమ సెల్‌ఫోన్‌లో తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే మహిళలు హెల్ప్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొన్ని చోట్ల బాల్య వివాహాలు జరుగుతుండటంపై అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న వయసులో వివాహాలు జరపడం వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇది చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా తెలిసినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కుటుంబ బాధ్యతలపై కూడా మహిళలకు అధికారులు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా కుటుంబ సభ్యులను నియంత్రించడంలో మహిళల పాత్ర కీలకమని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలపై వేధింపులు, దాడులపై కఠిన చర్యలు తీసుకుంటూ భద్రతను మరింత బలోపేతం చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో దేవనకొండ సీఐ వేణుగోపాల్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టగా, మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు, ప్రజలకు దేవనకొండ పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.




## రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్ లక్ష్మీరాజు




**హొళగుంద, మే 7, స్ఫూర్తి పత్రిక: -** మండల కేంద్రంలోని పలు రేషన్ షాపులను తహశీల్దార్ లక్ష్మీరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని షాప్ నెంబర్ 1324002,1324004 మరియు 1324035 లను సందర్శించిన తహశీల్దార్, అక్కడ స్టాక్ రిజిస్టర్లను, నిల్వ ఉన్న సరుకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్డుదారులకు ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణంలో నాణ్యమైన బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను నిర్ణీత సమయంలోగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. తూకంలో తేడాలు వచ్చినా, పంపిణీలో అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రేషన్ షాపుల పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉండాలని, ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఆయా రేషన్ షాపుల డీలర్లకు సూచించారు. ఈ తనిఖీల్లో వి ఆర్ ఓ ప్రహ్లాద, సిబ్బంది నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## హొళగుంద టాపర్ షాలి సక్లైన్ కు ఘన సన్మానం



**హొళగుంద, మే 7, స్ఫూర్తి పత్రిక- :** పదవ తరగతి ఫలితాల్లో 582/600 మార్కులు సాధించి హొళగుంద మండల టాపర్‌గా నిలిచిన హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి షాలి సక్లైన్ ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. గిరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.కె. గిరి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థి ప్రతిభ పాఠశాలకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. షాలి సక్లైన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

## రాయితీపై వ్యవసాయ యంత్రాలు

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి




### ఏఓ ఆనంద్ లోకదళ్

**హొళగుంద, మే 7, స్ఫూర్తి పత్రిక-** రైతులకు మేలు చేకూర్చే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ యంత్రీకరణ పరికరాలను అందజేస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ రైతులకు సూచించారు. ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ ఆధ్వర్యంలో కూటమి పార్టీ నాయకులు మరియు రైతులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం అమలు తీరు, విధివిధానాల గురించి రైతులకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని ఆధునీకరించే క్రమంలో రైతులకు ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు మరియు మహిళా రైతులకు 50% రాయితీ, ఇతర రైతులకు 40% రాయితీ లభిస్తుందన్నారు. భూమి కలిగి ఉన్న రైతులు, రైతులు మరియు గత మూడు ఏళ్లలో కనీసం మూడు సీజన్లలో ఈ పంట అప్లికేషన్‌లో నమోదు చేసుకున్న కౌలు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గత ఏడాది (2024-25) సబ్సిడీ పొందిన వారు మరియు ఒకే కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది దరఖాస్తు చేయడానికి వీలులేదన్నారు. ఆసక్తి గల రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులకు మే 5వ తేదీ నుంచి మే 19వ తేదీ అర్ధరాత్రి వరకు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. మే 23 నుండి 25 వరకు జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఆన్‌లైన్ లాటరీ నిర్వహించబడుతుందనీ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆమోదం పొందిన తర్వాత లబ్ధిదారుల జాబితా విడుదల అవుతుందన్నారు. ఎంపికైన వారికి ఫోన్ ద్వారా సమాచారం పంపబడుతుందని తెలియజేశారు. ఎంపికైన రైతులు 15 రోజుల్లోపు రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా డీలర్‌కు చెల్లించి, కొనుగోలు ఆర్డర్ పొందితే ఆర్డర్ ఇచ్చిన 15 రోజుల్లోపు డీలర్ యంత్రాలను సరఫరా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద గౌడ్, నాయకులు గవి సిద్దప్ప, బసవరాజు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ముదురుతున్న ఫెవికాల్ బంధం!

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా మొదలవలేదేమిటా అని అనుకుంటున్నామో లేదో మొదలెట్టేశారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందనీ, సీమ ఎడారి అవుతోందనీ కొన్ని గొంతులు ఆనవాయితీ ప్రకారం నిందించడం మొదలెట్టాయి. ఆ కుటుంబం అధికారంలో ఉంటే సీమ పచ్చగా మారిపోతుంది. అధికారం పోగానే సీమ ఎడారి అయిపోతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కులాల కుంపట్లు రాజుకుంటున్నాయి. ఇది కూడా ఆ కుటుంబం అధికారంలో లేనప్పుడే. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించకపోతే సీమ ఏమైపోవాలి అంటూ వైసీపీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం కర్నూలులో ఒక సభ నిర్వహించారు. ఎన్జీటీ ఆదేశాల వల్ల ఈ పథకం 2020లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ఆగిపోయింది. ఆ తర్వాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి దాని గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోగానే ఆ పథకం గుర్తుకు వచ్చింది. ఇంకేముందీ, ఆ కుటుంబం కోసం పనిచేసే కొంత మంది రాయలసీమ మోతుబరులు స్వరాలు సవరించుకుంటున్నారు. సీమకు అన్యాయం చేస్తారా? అంటూ గొంతు విప్పే పనిలో ఉన్నారు. ఇక్కడ కీలకమైన మరో అంశం కూడా ఉంది. జగన్‌రెడ్డి కోసం రాయలసీమకు చెందిన మోతుబరులే కాకుండా తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ కూడా పనిచేస్తుంటుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం ద్వారా కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నారని భారత రాష్ట్ర సమితి గతంలో విమర్శించింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కూడబలుక్కొని తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నిర్వహించిన పోరుబాట గురించి భారత రాష్ట్రసమితి పట్టించుకోలేదు. తెలంగాణకు ద్రోహం చేయాలనుకోవడం ఏమిటి? అని జగన్‌రెడ్డిని నిలదీయలేదు. తెలుగుదేశం పార్టీ లేదా మరో పార్టీ ఈ పని చేసి ఉంటే బీఆర్ఎస్ నాయకులు నోటికి పనిచెప్పేవారు. కేసీఆర్ పత్రికలో గుండెలు బాదుకొనేవారు. వైసీపీ నిర్వహించిన సభ గురించి కేసీఆర్ పత్రికలో ఒక్క వార్త కూడా రాయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఏ కార్యక్రమాన్ని చేపట్టినా తెలంగాణ ఎడిషన్‌లో కూడా ప్రముఖంగా ప్రచురించే జగన్‌రెడ్డి రోత మీడియాలో కూడా ఈ వార్త కనిపించలేదు. అంటే ఆంధ్రప్రదేశ్‌లో తాము చేసే రాజకీయాల వల్ల తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఇబ్బంది కలగకూడదు అని జగన్ అండ్ కో భావిస్తున్నారన్నమాట! అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టే కార్యక్రమాలను కేసీఆర్ సొంత మీడియా కప్పిపెడుతోంది. అంటే తెలంగాణ ప్రయోజనాల కన్నా జగన్‌రెడ్డి ప్రయోజనాలే కేసీఆర్ అండ్ కోకు ముఖ్యమని అర్థమవుతోంది. తమ రాజకీయ ప్రత్యర్థులు అధికారంలో ఉన్నప్పుడే అటు జగన్‌రెడ్డికి గానీ, ఇటు కేసీఆర్‌కు గానీ తమ ప్రాంత ప్రయోజనాలు గుర్తుకొస్తాయి. వారు అధికారంలో ఉంటే మాత్రం తమ ప్రాంత ప్రయోజనాలు పట్టవన్నమాట! రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఆందోళన మొదలెట్టిన జగన్‌రెడ్డిని కేసీఆర్ అండ్ కో పల్లెత్తు మాట అనకపోవడానికి కారణం ఏమిటి? చంద్రబాబును తిడుతున్నట్టుగా జగన్‌రెడ్డిని తెలంగాణ ద్రోహి అని ఒక్క రోజైనా విమర్శించారా? నిజానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల శ్రీశైలం జలాల్లో తెలంగాణకు నష్టం జరిగే అవకాశం ఉంది. చంద్రబాబు ప్రతిపాదిస్తున్న నల్లమలసాగర్ వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఏమీ ఉండదంటున్నారు. పోలవరం నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను వినియోగించుకోవడానికే నల్లమలసాగర్‌ను చంద్రబాబు ప్రతిపాదించారు. అయినా గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోతారా అని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. సముద్రంలో కలిసే జలాలను వాడుకుంటే తప్పేమిటి? అని కేంద్ర జల సంఘం చైర్మన్ కూడా ప్రశ్నించడం గమనార్హం. నీళ్ల రాజకీయాలు తెలుగునాట ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ కోసం తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టగా, మిగులు జలాల ఆధారంగా కాకుండా నికర జలాల ఆధారంగానే ఆ పథకాన్ని చేపట్టాలని వైఎస్ రాజశేఖరరెడ్డి అప్పట్లో నానా యాగీ చేశారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి అధికారం దూరం కాగానే రాయలసీమతో పాటు కులాల కుంపట్లు గుర్తుకు వస్తాయి. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. దీనిపై ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న చంద్రబాబు గానీ, జగన్‌రెడ్డి గానీ అభ్యంతరం చెప్పలేదు. ఎందుకంటే, దుమ్ముగూడెం తర్వాత దిగువకు ప్రవహించే గోదావరి జలాల ఆధారంగానే పోలవరం నిర్మితమవుతోంది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి వచ్చే ఈ వరద జలాలను తెలంగాణ వినియోగించుకోలేదు. వినియోగించుకున్నా పోలవరం ప్రాజెక్టుకు ఇబ్బంది లేదు. ఎందుకంటే ప్రతి ఏటా కొన్ని లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి దిగువన సముద్రంలో కలుస్తుంది. అయినా ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి అధికారం కోల్పోయినందున నీటి రాజకీయాలకు తెరలేపారు. తెలంగాణ ప్రజల దృష్టిలో చంద్రబాబును దోషిగా చిత్రీకరించాలని కేసీఆర్, రాయలసీమ ప్రజల దృష్టిలో చంద్రబాబును ద్రోహిగా చిత్రీకరించాలని జగన్‌రెడ్డి ఎత్తుగడలు సిద్ధం చేసుకొని పరస్పర సహకారంతో అమలు చేస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య వైరం ముదురుతుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జగన్‌రెడ్డి మధ్య మొదటి నుంచీ వైరం ఉంది. ఈ క్రమంలో తమ ప్రత్యర్థులను ఉమ్మడిగా ఎదుర్కోవాలని కేసీఆర్, జగన్‌రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ రెండు పార్టీలకూ చెందిన సోషల్ మీడియా విభాగాలు కూడా కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో కేసీఆర్‌కు కష్టం వస్తే వైసీపీ సోషల్ మీడియా రక్షణగా నిలబడుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై ఉమ్మడిగా దాడి చేస్తున్నారు. తెలంగాణ రాజకీయాలతో చంద్రబాబుకు ఏమి పని అని ప్రశ్నిస్తున్న కేసీఆర్ అండ్ కో, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఎందుకు వేలుపెడుతున్నారో వారికే తెలియాలి. తెలంగాణలో జల రాజకీయాలను బీఆర్ఎస్ ముమ్మరం చేయగా, రాయలసీమ హక్కుల పేరిట జల రాజకీయాలకు వైసీపీ తెరలేపింది. రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా తెలంగాణను రక్షణ కవచంగా కేసీఆర్ అండ్ కో ఎలా వాడుకొనే ప్రయత్నం చేస్తున్నారో ఆంధ్రప్రదేశ్‌లో అధికారం పోగానే వైఎస్ కుటుంబం కూడా రాయలసీమను అలా రక్షణ కవచంగా వాడుకుంటూ వస్తోంది. ఇద్దరిదీ ఒకే దారి. ఆంధ్రప్రదేశ్‌లో అధికార మార్పిడి జరిగి ఏడాదిన్నర అయినందున జగన్‌రెడ్డి తన వద్ద ఉన్న అస్త్రశస్త్రాలకు పదును పెడుతున్నారు. రాయలసీమ ప్రజలను రెచ్చగొట్టడం కోసం స్కెచ్ సిద్ధం చేస్తూనే మిగతా జిల్లాలలో కులాల కుంపట్లను రాజేయడం మొదలుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కమ్మ-- కాపు కులాల మధ్య విద్వేష బీజాలు నాటింది కూడా ఆ కుటుంబమే. దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత ఈ రెండు కులాలవారూ ఒకే రాజకీయ వేదిక పంచుకుంటున్నారు. సహజంగానే ఇది జగన్‌రెడ్డి కడుపు మంటకు కారణం అవుతోంది. కమ్మ-- కాపులది డెడ్లీ కాంబినేషన్. ఈ కాంబినేషన్‌కు ఇప్పుడు బీసీలు, మాదిగలు, ముస్లింలు జత కలిశారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి బలమైన రాజకీయ వేదికగా రూపొందింది.

## ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

# నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి పనులు

### హొళగుంద - ఆలూరు రహదారికి మహర్దశ....!

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు




**హొళగుంద, మే 7, స్ఫూర్తి పత్రిక-** రాష్ట్రంలో ఏళ్ల తరబడి అధ్వానంగా ఉన్న గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడంతో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో 'గుంతలు లేని రోడ్లు' ఉండాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పనులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో భాగంగా ముఖ్యంగా హొళగుంద - ఆలూరు వయా ఎల్లార్తి ప్రధాన రహదారి మరమ్మత్తు పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎల్లార్తి దర్గాలకు నిత్యం తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు వస్తుంటారు. గతంలో ఈ రోడ్డు గుంతలమయంగా ఉండటంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల మండల ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలూరు ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాలు అందిన వెంటనే యుద్ధప్రతిపాదికన పనులు ప్రారంభం జరగడంతో ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు బాగుపడుతుండటంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రమాదాల భయం కూడా తొలగిపోయిందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని ప్రజలు కొనియాడుతున్నారు. ప్రత్యేక చొరవతో పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నా ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీ మహానాడు.. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా లోకేశ్

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు- 2026 ను నిర్వహించనున్నారు. ఈ మహానాడు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. మొత్తం 21 కమిటీలను నియమించింది. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నియమించింది. ఈ మహానాడు మే 27న ప్రారంభమై.. 29వ తేదీతో ముగియనుంది. ఈ మహానాడు నిర్వహణ కోసం మే 6వ తేదీన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ ముగింపు సభకు దాదాపు ఏడు లక్షలకు పైగా కార్యకర్తలు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు.

## 2024లో మల్టీబ్యాగర్లుగా మారిన 7 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 50 లోపే



సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు ఏకంగా 354 శాతం రిటర్నులు అందించింది. ప్రస్తుతం షేరు ధర రూ. 35 గా ఉంది. గత 6 నెలల్లోనే 628 శాతానికిపైగా పెరిగింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 1,810 కోట్లుగా ఉంది.?సన్ షైన్ క్యాపిటల్ - స్టాక్ జనవరి నుంచి ఇప్పటివరకు 227 శాతం పెరిగింది. ప్రస్తుత మార్కెట్ ధర రూ. 4 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ. 400 కోట్లుగా ఉంది.హిందుస్తాన్ మోటార్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 140 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు దర రూ. 38 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 804 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 48.60 గా ఉంది.విపుల్ ఎఆజూబశ్రీఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు 137 శాతం లాభాలు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 41 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 491 కోట్లుగా ఉంది.పాలిటెక్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 112 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 12 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 315 కోట్లుగా ఉంది.?పీవీపీ వెంచర్స్ -ఈ స్టాక్ 2024 లో 102 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 29 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 740 కోట్లుగా ఉంది.విన్ ట్రాన్ ఇన్ఫర్మాటిక్స్ - ఈ స్టాక్ ఈ ఏడాది 101 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 30 ధర వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 235 కోట్లుగా ఉంది.గమనిక: ఈ కథనం కేవలం సమాచారం కోసం మాత్రమే. స్టాక్స్ రికమండేషన్ కాదు. స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని ఎకనామిక్ టైమ్స్ సూచించదు.

## మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు ఏమౌతుందో తెలుసా..? ఆధార్ క్లోజ్ చేయవచ్చా.





బ్యాంకుకు వెళ్లాలన్నా, రైలు టిక్కెట్టు కొనాలన్నా మనం ముందుగా చూసేది ఆధార్ కార్డు ఉందా లేదా అన్నదే. ఆధార్ కార్డ్ మన గుర్తింపుతో పాటు ముఖ్యమైన పత్రం.ఇది లేకుండా ప్రస్తుతం ప్రభుత్వ, ప్రభుత్వేతర పనులు జరగడం లేదు. అయితే ఒక వ్యక్తి చనిపోతే అతని ఆధార్ కార్డును ఎవరూ దుర్వినియోగం చేయకుండా ఎలా చేయాలి. ఆధార్ కార్డును సరెండర్ చేయవచ్చా లేదా మూసివేయవచ్చా? ఈ కథనంలో తెలుసుకుందాం.ఆధార్ కార్డ్‌పై వ్రాసిన 12 అంకెల ప్రత్యేక సంఖ్య, పేరు, చిరునామా, వేలిముద్ర వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని కలిగి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆధార్ కార్డు గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. తద్వారా ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఆధార్ కార్డుకు ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మరణించిన వ్యక్తి ఆధార్ కార్డును సరెండర్ చేయాలా లేదా మూసివేయాలా? టాప్ వేరియంట్.. కొనేముందు ఇవి తెలుసుకోండి!ఆధార్ కార్డును జారీ చేస్తుంది. మీరు మైనర్లు, నవజాత శిశువుల కోసం కూడా ఆధార్ కార్డును తీసుకోవచ్చు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతని ఆధార్ కార్డును సరెండర్ చేయడం లేదా మూసివేయడం గురించి ఇంకా ఎటువంటి నియమాలు రూపొందించబడలేదు. అంటే మీరు మీ ఆధార్ కార్డును సరెండర్ చేయలేరు లేదా రద్దు చేయలేరు.అయితే ఆధార్ కార్డును సురక్షితంగా ఉంచడానికి ఆధార్ లాక్ సౌకర్యాన్ని అందిస్తుంది.ఆధార్ కార్డును లాక్ చేసిన తర్వాత దానిని ఉపయోగించలేరు. ఆధార్ కార్డును ఉపయోగించాలంటే ముందుగా దాన్ని అన్‌లాక్ చేయాలి. మీ కుటుంబంలో ఎవరైనా చనిపోతే మీరు అతని ఆధార్ కార్డును లాక్ చేయవచ్చు లేదా ఆధార్ కార్డ్‌ను ఎవరూ దుర్వినియోగం చేయకుండా సురక్షితంగా ఉంచుకోవచ్చు.

## ప్రపంచాన్నే వణికిస్తున్న ఒకే ఒక చిన్న కీటకం.. డైనోసార్లకంటే భయంకరంగా



కొన్ని విషయాలు వినడానికి సింపుల్‌గా అనిపిస్తుంటాయి కానీ.. అవి మాత్రమే తీవ్రంగా ప్రభావితం చేస్తుంటాయి. కొన్ని సమస్యలు ఇతరులు చెప్తుంటే విని ఓష్..అంతేనా.. అనుకుంటాం కానీ.. వాటి బాధ ప్రాబ్లమ్ ఫేస్ చేస్తున్నవారికే బాగా అర్థం అవుతుంది. ప్రజెంట్ బొద్దింకల విషయంలోనూ అదే జరుగుతోంది. చూడటానికి చిన్నగానే ఉండే ఈ కీటకాలు ఇండ్లల్లో, ఆఫీసుల్లో తిరగాడుతూ పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. వాటిని పారదోలడానికి ఎంత ప్రయత్నించినా చాలామంది విఫలం అవుతున్నారు. ఎందుకిలా?శరీర నిర్మాణంలోనే ప్రత్యేకతలుప్రపంచంలోనే అత్యంత పురాతనమైన కీటకాల్లో బొద్దింకలు ఒకటి. పరిమాణంలో చిన్నవే అయినా ఇవి అన్ని రకాల పర్యావరణ, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ మనగలుగుతున్నాయి. వ్యర్థ పదార్థాలు, సబ్బులు, వాల్ పేపర్, పెయింట్, టపాసుల జిగురు, గుడ్డ ముక్కలు, బుక్ బైడింగ్‌లు, కేబుల్ వైర్లు.. ఇలా ప్రతిదీ వీటికి ఆహారంగా ఉపయోగపడుతుంది. దీంతోపాటు బొద్దింకలు తమ శరీర నిర్మాణంలోనే ప్రత్యేక లక్షణాలు, సామర్థ్యాలు కలిగి ఉంటాయని చెప్తున్నారు. అందుకే ఎవరైనా బొద్దింకల పట్టుకున్నప్పటికీ ఆ సందర్భంలో అవి పట్టుకున్న కాళ్ల భాగం నుంచి తమ శరీరాన్ని తెంచేసుకొని పారిపోతాయి. తర్వాత వాటికి కొత్త కాళ్లు కూడా వస్తాయి.డైనోసార్లకంటే కంటే బలమైనవి!శత్రువుల నుంచి, ప్రకృతి వైపరీత్యాల నుంచి తమను తాము రక్షించుకునే ఈ ప్రత్యేక లక్షణాలు బొద్దింకలలో సహజంగానే ఉంటున్నాయి. కాబట్టి అవి డైనోసార్లకంటే బలవంతమైనవని, భూమిపై అణుయుద్ధం జరిగినప్పటికీ అవి మనుగడసాగిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటువంటి శారీరక లక్షణాల మూలంగానే పురాతన కాలంలో గ్రహశకలాలు భూమిని ఢీకొన్నప్పుడు, డైనోసార్లు నశించాయి కానీ బొద్దింకలు మాత్రం మనుగడ సాగించాయని చెప్తున్నారు.పరిస్థితులకు అనుగుణంగా..ఎటువంటి వెదర్‌లో అయినా తట్టుకోగలిగేలా బొద్దింకలు తమ శరీరాలను కుదించుకుంటాయి. పైగా వాటి శరీరాలు చదునుగా ఉంటాయి. దీని కారణంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఈజీగా తప్పించుకోగలుగుతాయి. ఎండ, వాన, వివిధ పరిస్థితుల్లో తాకిడి, ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు సంభవించినప్పుడు చాలా జంతువులు ఇబ్బంది పడుతుంటాయి. వాటికి తలదాచుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. కానీ బొద్దింకలకు ఆ ప్రాబ్లం అస్సలు ఉండదు. అవి ఏ పరిస్థితుల్లోనైనా చిన్న ఆకుచాటునో, నేల పగుళ్లలోనో ఆశ్రయం పొందుతాయి.ప్రమాదాన్ని పసిగట్టగానే..ఏదైనా ప్రమాదం సంభవిస్తుందని పసిగట్టగానే అవి తమ శరీరాన్ని కుంచింపజేసుకుని గుండ్రంగా ముడుచుకుంటాయి. అందుకే ప్రస్తుతం విపరీతమైన చలి ప్రాంతమైన అంటార్కిటికాలో మినహా ప్రపంచ వ్యాప్తంగా బొద్దింకలు పెద్ద సమస్యగా మారుతున్నాయి. అంటార్కిటికా వాతావరణంలో కూడా మూడు రోజులు బతికేస్తాయట. శాస్త్రవేత్తల ప్రకారం.. బొద్దింకలు 35 మిలియన్ సంవత్సరాల నుంచి ఈ భూమిపై మనుగడ సాగిస్తున్నాయి. వీటిని శాశ్వతంగా ఎలా నివారించాలో ఇప్పటికీ పరిష్కారంలేని సమస్యగానే మిగిలిపోయింది.


## జియో యూజర్లకు అంబానీ గుడ్‌న్యూస్ అతి తక్కువ ధరల్లోనే జియో 5జీ స్మార్ట్ ఫోన్




రిలయన్స్ జియో ఏ నిర్ణయం తీసుకున్న అది సంచలనమే. టెలికం రంగంలో దూసుకుపోతున్న జియో.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసకోబోతోంది. జియో నుంచి 5జీ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకురానుంది.5 స్మార్ట్‌ఫోన్‌లో 6జీబీ ర్యామ్‌తో వస్తుంది. అంతేకాకుండా 128జీబీ, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజీతోఉండనుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 16-మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరాను, 6-మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా కూడా ఉంటుంది.ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5000%పాూష్త్ర% బ్యాటరీని కలిగి ఉంటుంది. మీరు 33 ఫాస్ట్ ఛార్జర్‌ని ఉపయోగించి సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఈ స్మార్ట్‌ఫోన్ పూర్తిగా ఛార్జ్ చేయడానికి 30 నిమిషాలు మాత్రమే పడుతుందట. 2 రోజుల వరకు ఛార్జింగ్ వస్తుంది.ఈ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే గురించి మాట్లాడినట్లయితే, ఇది 5.5 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. దీనిలో మీరు 4 నాణ్యతతో వీడియోలను సులభంగా చూడవచ్చు.ఇప్పుడు చాలా మంది స్మార్ట్‌ఫోన్ ఎప్పుడు లాంచ్ అవుతుందని ఎదురు చూస్తున్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ అధికారిక లాంచ్ తేదీ ఇంకా ప్రకటించలేదు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ స్మార్ట్‌ఫోన్ జూన్ రెండవ లేదా మూడవ వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది.ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని, విడుదల తేదీని కూడా పొందవచ్చు.ఈ స్మార్ట్‌ఫోన్ ధరను కూడా త్వరలో వెల్లడి కానుంది. అయితే ఈ ఫోన్ విడుదల సమయంలో రూ.3000 వరకు ఉండే అవకాశం కనిపిస్తోంది.

# ప్రభుత్వ కార్యాలయానికి తాళాలు వేయడం దారుణం






**- దేవనకొండ ఉపాధి హామీ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి**

**- ప్రభుత్వ కార్యాలయాలపై రాజకీయ జోక్యం తగదన్న ఎమ్మెల్యే**

**- ఉద్యోగుల విధులకు ఆటంకాలు కల్పిస్తున్నారంటూ ఆగ్రహం**

**- జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్**

**- మరోసారి ఇలాంటి ఘటనలు జరగొద్దంటూ హెచ్చరిక**

**దేవనకొండ, మే 7 (స్ఫూర్తి పత్రిక):** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం ప్రభుత్వ కార్యాలయాన్ని గురువారం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి పరిశీలించారు. కార్యాలయం తాళం వేసి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే అక్కడి పరిస్థితులపై అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం.అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి, ప్రభుత్వ కార్యాలయాలకు రాజకీయ కారణాలతో తాళాలు వేయడం అత్యంత ఆందోళనకర విషయమని వ్యాఖ్యానించారు. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాల పనితీరుకు ఆటంకం కలిగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు.మండలంలోని కొంతమంది కూటమి నాయకులు తమ అనుచరులకు ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారంటూ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల విధుల్లో జోక్యం చేసుకోవడం, కార్యాలయాలను మూసివేయించే పరిస్థితులు తీసుకురావడం పరిపాలనా వ్యవస్థకు మంచిది కాదన్నారు.ఒక ప్రభుత్వ కార్యాలయానికి తాళాలు వేసే పరిస్థితి రావడం వెనుక ఉన్న కారణాలపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ జరపాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు భయాందోళనల మధ్య విధులు నిర్వర్తించే పరిస్థితి ఏర్పడితే ప్రజలకు సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించారు.ప్రభుత్వ కార్యాలయాలు రాజకీయ వేదికలు కావని, అవి ప్రజల అవసరాల కోసం పనిచేసే వ్యవస్థలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే వారిపై జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి, సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.నియోజకవర్గంలో ఇకపై ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా అడ్డంకులు సృష్టించినా, ఉద్యోగులను బెదిరించినా సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు.ఈ



ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, ప్రభుత్వ కార్యాలయాల భద్రత, ఉద్యోగుల విధుల నిర్వహణపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఎంసీఎక్స్‌లో తగ్గిన బంగారం ధర.. ఇక గోల్డ్ రేట్లు దిగొస్తాయా? నిపుణుల మాటేంటి?

బంగారం ధరలు రికార్డ్ స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. రోజు రోజుకు పెరుగుతున్న ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఇవాళ ఎంసీఎక్స్ మార్కెట్‌లో బంగారం ధరలు అర శాతం మేర దిగివచ్చాయి. మరి దేశీయంగా గోల్డ్ రేట్లు ఇక దిగివస్తాయా? వరుసగా తగ్గుదల నమోదవుతుందా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు? ఓసారి తెలుసుకుందాం. మంగళవారం మే 21వ తేదీన దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్ సెషన్‌లో బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి.

## జాగ్రత్త నాన్ స్టిక్ వంటసామాన్లు వాడితే డేంజర్..

ప్రస్తుతం చాలామంది ఇంట్లో ఉన్న కిచెన్లు అద్దంలా మెరుస్తున్నాయి. ఎందుకంటే కిచెన్ లో ఎక్కువగా నాన్ స్టిక్ పాత్రలే వాడుతున్నారు. ఇవి వాడటం వల్ల బౌల్స్ క్లీన్ చేయడం ఈసీ, ఫుడ్ ఆయిల్ కూడా ఆదా అవుతుంది.కానీ.. వీటి వల్ల ఆరోగ్యానికి ముప్పు ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తేల్చి చెప్తోంది.

# 6 నెలల్లోపే జీవిత కాల గరిష్టానికి బీఎస్ఈ.. 5 లక్షల కోట్ల డాలర్లకు ఎం-క్యాప్

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం సరికొత్త రికార్డు నమోదు చేశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.414.75 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి. జూన్ నాలుగో తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు లాభాల్లో సాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు స్టాక్స్ విక్రయిస్తున్నా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది.2023 నవంబర్ 29 నాటికి బీఎస్ఈ లిస్టె కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4 లక్షల కోట్ల డాలర్ల మార్కును దాటింది. కేవలం ఆరు నెలల్లోపే బీఎస్ఈ ఎం-క్యాప్ లక్ష కోట్ల డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ ఆల్ టైం గరిష్టానికి 250 పాయింట్ల దూరంలో నిలిచింది. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ ఇండెక్సులు కొత్త గరిష్టాలకు దూసుకెళ్లాయి.దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు, అత్యంత సంపన్నుల (హెచ్ఎన్ఐఎస్) మద్దతుతో స్టాక్ మార్కెట్లలో బుల్ పరుగులు తీసింది. ఈ నెలలో



దలాల్ స్ట్రీట్ నుంచి రూ.28 వేల కోట్ల లోపు విలువైన స్టాక్స్‌ను విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయించారుమెటల్, పవర్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు మద్దతు లభించింది. ఎనిమిది సెషన్లలో బీఎస్ఈలో ర్యాలీ కొనసాగింది. ఫలితంగా ఇన్వెస్టర్ల సంపద రూ.21.27 లక్షల కోట్లు పెరిగింది. గత మార్చి 13 నుంచి బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.372.17 లక్షల కోట్ల నుంచి రూ.42.46 లక్షల కోట్లు పెరిగింది.మంగళవారం ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 73,842.96 పాయింట్ల వద్ద నష్టాలతో మొదలైంది. అంతర్గత ట్రేడింగ్‌లో 74,189.19 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి 73,762.37 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 52.63 పాయింట్లు కోల్పోయి 73,953.31 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.05 పాయింట్ల లబ్ధితో 22,529.05 పాయింట్ల వద్ద ముగిసింది. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ 83.31 వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ లబ్ధి పొందగా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) స్టాక్స్ నష్టాలతో ముగిశాయి.

## ఆడీ నుంచి క్యూ7 బోల్డ్ ఎడిషన్ ఆవిష్కరణ..!




ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఎ ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.97.84 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఆడీ క్యూ7 బోల్డ్ ఎడిషన్ కారు బ్లాక్ స్టైలింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ అండ్ రేర్‌లో బ్లాక్డ్ ఔట్ ఆడి రింగ్స్ తోపాటు గ్లాస్ బ్లాక్ ఫ్రంట్ గ్రిల్లె , బ్లాక్ విండో, ఓఆర్వీఎంస్, రూఫ్ రెయిల్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మ్యాట్రిక్స్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉంటాయి. ఈ కారు నాలుగు ఎక్స్‌టీరియర్ రంగులు గ్లాసియర్ వైట్, మైథోస్ బ్లాక్, నవర్రా బ్లూ, సమురాయ్ గ్రే రంగుల్లో లభిస్తుంది. ఈ కారు లిమిటెడ్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.ఇంకా క్యాబిన్‌లో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ 19-స్పీకర్ బీ అండ్ ఓ సౌండ్ సిస్టమ్, ఫోర్ జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పార్క్ అసిస్ట్ ప్లస్, 360 డిగ్రీ కెమెరా, పనోరమిక్ సన్ రూఫ్, అంబియెంట్ లైటింగ్ తదితర ఫీచర్లు జత చేశారు. ఈ కారు ఏడు వేర్వేరు డ్రైవ్ మోడ్స్‌లో లభిస్తుంది. 3.0 లీటర్ల టర్బో చార్జ్‌డ్ వీ6 ఇంజిన్ విత్ 48వాట్ల మైల్డ్ హైబ్రీడ్ సిస్టమ్, హైబ్రీడ్ పవర్ ట్రైన్ సెటప్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 335 బీహెచ్పీ విద్యుత్, 500 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, బ్రాండ్ ఐకానిక్ క్వాట్రో ఆల్ వీల్ డ్రైవ్ (ఏడబ్ల్యూడీ) సిస్టమ్ ద్వారా అన్ని వీల్స్‌కు పవర్ సరఫరా చేస్తుంది.

## నేలకు జారిపడ్డ పసిడి ధర.. ఒక్కరోజే రూ.6,500 తగ్గుదల, కొనుక్కోండి

పసిడి వరుస దూకుడుకు నేడు కళ్లెం పడింది. నిన్న ఇరాన్ అధ్యక్షుడి మృతితో అకస్మాత్తుగా పెరిగిన పసిడి ధరలు నేడు తిరిగి చల్లబడ్డాయి.నేడు ధరల్లో భారీ పతనం కొనసాగటం భారతీయ పసిడి ప్రియులను సంతోషానికి గురిచేసింది. దీంతో అనేక మంది మళ్లీ రేట్లు పెరగకముందరే షాపింగ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు.22 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు నేడు నిన్నటితో పోల్చితే రూ.6,000 క్షీణతను నమోదు చేసింది. ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు ధర.. చెన్నైలో రూ.6,860, ముంబైలో రూ.6,830, ఢిల్లీలో రూ.6,845, కలకత్తాలో రూ.6,830, బెంగళూరులో రూ.6,830, కేరళలో రూ.6,830, వడోదరలో రూ.6,835, జైపూరులో రూ.6,845, లక్నోలో రూ.6,845, నాశిక్ లో రూ.6,833, అయోధ్యలో రూ.6,845, బళ్లారిలో రూ.6,830, గురుగ్రాములో రూ.6,845, నోయిడాలో రూ.6,845గా కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే రూ.6,500 భారీ క్షీణతను నేడు నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రధాన నగారాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు.. చెన్నైలో రూ.7,484, ముంబైలో రూ.7,451, ఢిల్లీలో రూ.7,466, కలకత్తాలో రూ.7,451, బెంగళూరులో రూ.7,451, కేరళలో రూ.7,451, వడోదరలో రూ.7,456, జైపూరులో రూ.7,466, లక్నోలో రూ.7,466, నాశిక్ లో రూ.7,454, అయోధ్యలో రూ.7,466, బళ్లారిలో రూ.7,451, గురుగ్రాములో రూ.7,466, నోయిడాలో రూ.7,466గా ఉన్నాయి.ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6,830గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7,451 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,900 తగ్గి రూ.99,000 వద్ద కొనసాగుతోంది.


SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com